# సారూ.. జర చూడండీ..!

✧ కోతకు గురైన రోడ్డు.. ✧ ప్రమాదం జరగకముందే పరిష్కారం చూపాలి



దిలావర్పూర్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

దిలావర్పూర్ మండలం మాడేగావ్, కదిలి గ్రామాలకు వెళ్లే ఘాట్ రోడ్డు కోతకు గురైంది. ఇటీవలే కురిసిన వర్షాలకు కోతకు గురైన ఈ ఘాటు రోడ్డు ప్రమాదకరంగా మారింది. రోడ్డుకు సరైన పరిష్కారం లేక మిగతా 2లో..


ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

గురువారం 18, సెప్టెంబర్ 2025




# ఒక్క బస్తాతో.. సాగు సాధ్యమేనా..?

❄ యూరియా కోసం రైతులు బారులు..

❄ ఒక్క బస్తాతో నిరాశ చెందిన రైతులు

❄ నచ్చజెప్పిన అధికారులు



వేమనపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

యూరియా కోసం ఎదురుచూస్తున్న తమకు నిరాశే మిగులుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం యూరియా కోసం వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద రైతులు ఉదయం నుంచి బారులు తీరారు. ఒక్కో రైతుకు కేవలం ఒక్క బస్తా మాత్రమే అందించడంతో రైతులు ఆందోళన చెందారు. కీలక దశలో ఉన్న పంటకు ఒక్క బస్తా ఎలా సరిపోతుందని ప్రశ్నించారు. సమయానికి యూరియా అందకపోతే పంట దిగుబడి రాక తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని వాపోయారు. 2లో..

# సింగరేణి లాభాల ప్రకటనలో జాప్యం సరికాదు

- ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వి. సీతారామయ్య
- 19న జీఎం కార్యాలయాల ముట్టడి

నస్పూర్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

గత ఆర్థిక సంవత్సరం సింగరేణి సంస్థకు వచ్చిన లాభాలను ప్రకటించడం జాప్యం చేయడం సరికాదని గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. బుధవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్.కె 5, ఎస్సార్పీ ఓసీపీ, ఆర్.కె న్యూ టెక్ గనులలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లకు ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముష్కె సమ్మయ్య బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదాలతో మిగతా 2లో..



## అక్టోబర్ 2 వరకు జిల్లాలో

# ప్రత్యేక వైద్య శిబిరాలు

★ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



నస్పూర్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల ప్రకారం అక్టోబర్ 2వ తేదీ వరకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం స్వశక్తి నారి శశక్తుపరివార్‌లో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, తెలంగాణ వైద్య విధాన పరిషత్ పర్యవేక్షకులు కోటేశ్వర్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్‌లతో కలిసి వైద్య ఆరోగ్య శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన స్త్రీ శక్తివంతమైన కుటుంబం కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 2వ తేదీ వరకు ప్రత్యేక వైద్య నిపుణుల ద్వారా వైద్య శిబిరాలు నిర్వహించి మహిళలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రం, జిల్లా ఆసుపత్రి, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహిళల ఆరోగ్యం, శ్రేయస్సు సమర్థవంతంగా ఉన్నట్లయితే శక్తివంతమైన కుటుంబం తయారవుతుందని తెలిపారు. ఈ శిబిరాలలో మహిళలు, యువతులు, పిల్లల కోసం ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, సరైన పౌష్టిక ఆహారం తీసుకోవడంపై అవగాహన కల్పించడం మిగతా 2లో..

# సారూ.. జర చూడండీ..!

(మొదటిపేజీ తరువాయి)

ఆర్ అండ్ బి అధికారుల నిరక్ష్య్ంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా అతి పురాతనమైన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీమాత అన్నపూర్ణేశ్వరి పాపహరేశ్వర ఆలయానికి వేల సంఖ్యలో భక్తులు ఈ రోడ్డు వెంట వెళ్తుంటారు. పొరపాటున వాహనం అదుపు తప్పిన ప్రమాదం ఏర్పడి ప్రాణాలు పోయే పరిస్థితి ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. ఇలా కోతకు గురైనప్పుడల్లా అధికారులు తూతూ మంత్రంగా తాత్కాలిక మరమ్మత్తులు చేపడుతారు. మరలా వర్షం కురిసిన తరువాత ఎప్పటిలాగే రోడ్డు ప్రమాదకరంగా మారుతుంది. అధికారులు తక్షణమే శాశ్వత పరిష్కారము చూపి రోడ్డు గురికాకుండా, ప్రమాదాలు జరగకుండా చూడాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## అక్టోబర్ 2వ తేదీ వరకు జిల్లాలో ప్రత్యేక వైద్య శిబిరాలు

(మొదటిపేజీ తరువాయి)

జరుగుతుందని తెలిపారు. టీకాలు, శుభ్రత, శారీరక దారుఢ్యం, మానసిక ప్రశాంతత వంటి ఆరోగ్యకరమైన ఆచారాలను దైనందిన జీవితంలో ప్రోత్సహించడం, ఆరోగ్యకరమైన అలవాట్లను ఆచరించడంపై వివరించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా. సత్యనారాయణ, డా. ప్రసాద్, డా. కృపాబాయి, డా. భీష్మ, డా. శ్రీధర్, డా. సుధాకర్ నాయక్, డా. హరిశ్చంద్రారెడ్డి, ఇతర వైద్యాధికారులు, వైద్యులు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి లాభాల ప్రకటనలో జాప్యం సరికాదు

(మొదటిపేజీ తరువాయి)

కలిసి హాజరై మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ ఈనెల 19న తలపెట్టిన జీఎం కార్యాలయాల ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మికులను కోరారు. ఆగస్టు 24న సింగరేణి డైరెక్టర్ల సమావేశం జరిగిందని, ఇప్పటివరకు సంస్థకు వచ్చిన లాభాలు ప్రకటించకపోవడంలో ఉన్న ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. ఈనెల 12న హైదరాబాద్ లో గుర్తింపు కార్మిక సంఘంతో జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో కంపెనీకి వచ్చిన లాభాలను ప్రకటించాలని, లాభాల్లో కార్మికులకు 35 శాతం వాటా చెల్లించాలని, గత స్ట్రక్చర్ సమావేశాల్లో అంగీకరించిన డిమాండ్లపై వెంటనే సర్క్యులర్లు జారీ చేయాలని డిమాండ్ చేశామని, యాజమాన్యం సరైన సమాధానం ఇవ్వకుండా దాటవేయడంతో స్ట్రక్చర్ సమావేశాన్ని బహిష్కరించినట్లు పేర్కొన్నారు. టీబీజీకేఎస్ హయాంలో కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదని, కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని రెండు పర్యాయాలు డైరెక్టర్ (పా) స్థాయి సమావేశాలు, ఒకసారి సీఎండీ స్థాయి సమావేశాల్లో కోరామని, 6 నెలలు గడిచినా ఇప్పటి వరకు యాజమాన్యం అంగీకరించిన డిమాండ్లకు సర్క్యులర్లు జారీ చేయలేదని అన్నారు. యాజమాన్యం తక్షణమే లాభాలు ప్రకటించి గతంలో జరిగిన స్ట్రక్చర్ సమావేశాల్లో యాజమాన్యం ఒప్పుకున్న అంశాల సర్క్యులర్లు జారీ చేయాలని, లేనియెడల భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, జీఎం కమిటీ చర్చల ప్రతినిధులు ప్రసాద్ రెడ్డి, బద్రి బుచ్చయ్య, సంపత్, అడ్డు శ్రీనివాస్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, పిట్ కార్యదర్శులు మోతే లచ్చన్న, గునిగంటి నర్సింగ రావు, ఆకుల లక్ష్ముుుు ్మణ్, నాయకులు నాగభూషణం, సురేష్, జాడి రాజ్ కుమార్, గజ్జి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా అమ్మకందారులపై దాడులు

**ఒకరి పై కేసు నమోదు**



**కాగజ్‌నగర్ టౌన్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ మండలంలోని ఈస్గాం గ్రామములో నాటుసారాయి అమ్మకందారులపై దాడులు నిర్వహించి నాటు సారా అమ్ముతున్న ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ రవి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఇస్ గం గ్రామంలో దాడులు నిర్వహించగా జాబిరే రాంబ వద్ద 2 లీటర్ల నాటుసారాయిని స్వాధీన పరచుకుని, ఆమె పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం నాటు సారాయి, గంజాయి మరియు మత్తు పదార్థాల వలన కలిగె దృష్ప్రభావాల గురించి ఈస్గం గ్రామములో అవగాహన సదస్సు నిర్వహించారు. ఎవరైన గ్రామాల్లో నాటుసారాయి, అక్రమ మద్యం అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడులలో ఎస్సైలు పి.లోభానంద్, ఐ.సురేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలను సామరస్యంతో పరిష్కరించుకోవాలి

**- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**నస్పూర్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

సమస్యలను సామరస్యంతో పరిష్కరించుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అటవీ శివ్ ఆశిష్ సింగ్‌తో కలిసి దండేపల్లి మండలం దమ్మన్నపేట, పాలగొర్రె గ్రామాల గిరిజన సంఘాల ప్రతినిధులు, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సమస్యలను సామరస్యంతో పరిష్కరించుకోవాలని, దాడులకు పాల్పడకూడదని తెలిపారు. సాగు చేసుకునేందుకు సుమారు 104 ఎకరాల భూమిలో అవకాశం ఉందని, అటవీ ప్రాంతాలలో కమ్యూనిటీ ఫారెస్ట్ మేనేజ్మెంట్ క్రింద గిరిజనులు వెదురు పంట సాగుకు ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అటవీ ప్రాంతాలలోని గిరిజనులు అటవీ భూములలో వెదురు పంట సాగు చేసేందుకు గుంతలు త్రవ్వడం, మొక్కలకు నీటిని అందించడం, యూరియా ఇతర పనులకు నిధులు మంజూరు చేయడమే కాకుండా వెదురు పంటను విక్రయించుకుని ఆదాయం పొందేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. సీతాఫలం, ఉసిరి, అల్లనేరేడు పంట సాగుకు అవకాశం ఉంటుందని తెలిపారు. దిగుబడి వచ్చిన తర్వాత పంట విక్రయించుకునే స ీ వ ం య ీ ం ం లో కమ్యూనిటీ/సొసైటీనిబంధనల ప్రకారం పంట విక్రయించిన డబ్బులు సొసైటీ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, లావాదేవీలకు సొసైటీ ప్రతినిధులు జవాబుదారీగా ఉంటారని తెలిపారు. డి.పి.ఆర్. ను రైతుల అంగీకారం మేరకు ప్రతిపాదించడం జరుగుతుందని, అటవీ శాఖ నిబంధనలను పూర్తిగా పాటించినట్లయితే రైతులకు ప్రయోజనం ఉంటుందని తెలిపారు. గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, గిరిజనులు ఆర్థికంగా ఎదిగేందుకు చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, రెవెన్యూ, అటవీ, పంచాయతీ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు, గిరిజన రైతులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**బోథ్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో తెలంగాణ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1948లో నిజాం నిరంకుశ పాలనకు స్వస్తి పలికి హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో విలీనమైన రోజును తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవంగా పాటించడం జరిగిందని. తెలంగాణ సమాజం వ్యవస్థలోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సెప్టెంబర్ 17ను తెలంగాణ జాతీయ సమైక్యత దినంగా పాటిస్తూ 2022 సెప్టెంబర్ నెలలో మూడు రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల ప్రారంభ వేడుకలను 2023 సెప్టెంబర్‌లో ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించాలని నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు బండారి శ్రీధర్ రెడ్డి, అల్లం కొండ ప్రశాంత్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఘనంగా తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలు

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఎఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేశారు. పట్టణంలోని రాజీవ్ చౌక్, రామాలయం, ఆర్‌కే1 స్తూపం, సూపర్ బజార్, రైల్వే స్టేషన్ ప్రాంగణాలలో పార్టీ నాయకులు జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల భూమి, భుక్తి, వెట్టి చాకిరి నిర్మూలన కోసం కమ్యూనిస్టు పార్టీ సాయుధ పోరాటం చేపట్టిందని, ఆ పోరాటంలో మూడు వేల గ్రామాలను విముక్తి చేసి, దాదాపు పది లక్షల ఎకరాల భూములను పేదలకు పంపిణీ చేశారని గుర్తుచేశారు. పోరాటంలో నలభై ఐదు వందల మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు త్యాగం చేసిన విషయాన్ని వారు స్మరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, పట్టణ కమ్యూనిస్టు పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

# ఒక్క బస్తాతో.. సాగు సాధ్యమేనా..?

(మొదటిపేజీ తరువాయి)

మంగళవారం ఉదయం రోడ్డుపై బైఠాయించి రైతులు నిరసన తెలుపడంతో ఏవో వీరన్న అధికారులతో మాట్లాడి కేవలం 662 బస్తాలు మాత్రమే తెప్పించారు. బస్తాలు వచ్చినవి అని తెలియగానే వేలాది మంది రైతులు ఉదయం 3 గంటలకే పిఏసిఎస్ కేంద్రానికి చేరుకొని లైన్ కట్టారు. ఎస్ఐ కోటేశ్వర్ తమ సిబ్బందితో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పంపిణీ జరిగేలా పర్యవేక్షించారు. వేలాదిగా రైతులు వచ్చిన 662 బస్తాలు అందించారు. ఇంకొంత మంది రైతులు వెనుదిరగాల్సి వచ్చిందిని వాపోయారు. అధికారులతో కొద్దిసేపు వాగ్వాదానికి దిగారు. మళ్ళీ రాగానే పంపిణీ చేస్తామని రైతులకు తెలిపారు. ఒక్క బస్తాకోసం కూడా గంటల కొలది క్యూలో నిలబడాల్సి వస్తుందని ప్రభుత్వం స్పందించి సరిపడా యూరియాను వెంటనే అందించాలని రైతులు కోరుతున్నారు.









# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**బెజ్జూర్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

బెజ్జూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో బుధవారం ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రామ్మోహన్ రావు, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అన్ని గ్రామపంచాయతీల్లోనూ గ్రామ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంచారు.

**వేమనపల్లి, సెప్టెంబర్ 17,ప్రభాతవార్త**

ప్రజా పాలన దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పుష్పలత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కుమారస్వామి,పోలీస్ స్టేషన్లో ఎస్సై కోటేశ్వర్, ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు జాతీయ జెండాను ఎగురవేసి మిఠాయిలను పంచారు.

**నస్పూర్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయం ఆవరణలో బుధవారం ప్రజా పాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు శ్రీరాంపూర్ జీఎం మునిగంటి శ్రీనివాస్ ముఖ్య అతిధిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ఉద్యోగులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, తెలంగాణ చరిత్ర ఎంతో ప్రాముఖ్యమైనదని, భారతదేశ స్వాతంత్ర్యం కోసం మిత, అతి వాదులు పోరాటాలు చేశారని, పలు పోరాటాల ద్వారా నిజాం సంస్థానం నుండి స్వేచ్ఛ పొందిన తెలంగాణ ప్రాంతం ఎన్నో పోరాటాల తర్వాత ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం ఎన్. సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కె. వెంకటేశ్వర రెడ్డి, డీజీఎంలు ఎస్. అనిల్ కుమార్, రాజన్న, ఆనంద్ కుమార్, హరి నారాయణ, సెక్యూరిటీ అధికారి జక్కా రెడ్డి, పర్చేజ్ అధికారి చంద్రశేఖర్, ఎన్విరాన్మెంట్ అధికారి హనుమాన్ గౌడ్, జీఎం కార్యాలయ పిట్ కార్యదర్శి సందీప్, జీఎం కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

**నస్పూర్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**





తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేపీ శ్రీరాంపూర్ జోన్ అధ్యక్షులు సత్రం రమేష్ అన్నారు. బుధవారం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని నస్పూర్ పట్టణంలోని సిసిసి కార్నర్ దగ్గర జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీజేపీ శ్రీరాంపూర్ జోన్ అధ్యక్షులు మాట్లాడుతూ, భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 13 నెలల తర్వాత 1948 సెప్టెంబర్ 17న భారత సైన్యం హైదరాబాద్‌లో నిజాం నవాబు లొంగుబాటు ప్రకటించిన తరువాత సర్దార్ వల్లభాయ్ పటేల్ తెలంగాణను భారతదేశంలో విలీనం చేశారని అన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్న పది సంవత్సరాలు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని అన్నారు. అనంతరం దేశ ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని బీజేపీ శ్రేణులు కేక్ కట్ సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పబ్బతినేని కమలాకర్ రావు, మాజీ ఉపాధ్యక్షులు జీవి ఆనంద్ కృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి పొన్నవేని సదయ్య, బద్రి శ్రీకాంత్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామ్రాజ రమేష్, మల్క రాజేశం, పట్టణ ఉపాధ్యక్షులు రాచకొండ సత్యనారాయణ, కట్కూరు సతీష్, గొల్ల మహేందర్, రామగిరి రాకేష్, కామరాజు, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన బొగ్గు బ్లాకులతోనే సింగరేణి మనుగడ సాధ్యం

**- జిఎల్‌బికెఎస్ రాష్ట్ర గౌరవ సలహాదారు టి. శ్రీనివాస్**

**నస్పూర్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి కీలక పరిశ్రమ అని, నూతన బొగ్గు బ్లాకులు వస్తేనే సింగరేణి సంస్థ మనుగడ సాధ్యమవుతుందని గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారు టి. శ్రీనివాస్ అన్నారు. బుధవారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ, ఐటీ దాడులకు భయపడి కేంద్రంతో రాజీ కుదుర్చుకుందని ఆరోపించారు. సింగరేణి యాజమాన్యం తెలంగాణలో కొత్త ప్రాజెక్టులు, బొగ్గు ఆధారిత పరిశ్రమలు స్థాపించి స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, సింగరేణికి రావాల్సిన 42,000 కోట్ల బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని, సింగరేణిలో ఆర్థిక సంక్షోభం ఏర్పడే ప్రమాదం పొంచి ఉందని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులను నిరక్ష్యం చేసిందని, కాంగ్రెస్, ఐఎన్టీయూసీ ఏఐటీయూసీలు ఎన్నికల హామీలు అమలు చేయడంలో విఫలమయ్యాయని, ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ రెండు అధికార పార్టీ సంఘాలేనని అన్నారు. కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీకి చిత్తశుద్ధి ఉంటే యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇచ్చి, కలిసొచ్చే కార్మిక సంఘాలతో పోరాటం చేయాలని, ఏఐటీయూసీకి అధికారం కావాలా, కార్మికుల ప్రయోజనాలు కావాలా తేల్చుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిఎల్‌బికేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి. చాంద్ పాషా, ఎస్‌సిసిడబ్ల్యుయు స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రహ్మానందం, జిఎల్‌బికేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మేకల రామయ్య, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు తిరుపతిరెడ్డి, అరుణ తదితరులు పాల్గొన్నారు.





## మిషన్ భగీరథ పైపు లీకేజీ..

**వేమనపల్లి, సెప్టెంబర్ 17,ప్రభాతవార్త**

వేమనపల్లి ప్రధాన రహదారి గొర్లపల్లి సమీపంలో నడి రోడ్డుపై మిషన్ భగీరథ పైపులైన్ పగిలిపోయి నీరంతా రహదారిపై ప్రవహిస్తుంది.రహదారిపై నిత్యం నీరు వృధాగా ప్రవహించడంతో ఆ మార్గంలో రాకపోకలు సాగించేందుకు స్థానికులు,వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. నీరు వృథా పోతున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో వాహనదారులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని వాహనదారులు, మండల ప్రజలు కోరుతున్నారు.



## కల్వర్ట్‌కు మరమ్మతులు

**వేమనపల్లి, సెప్టెంబర్ 17,ప్రభాతవార్త**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బుయ్యారం గ్రామ సమీపంలో ఉన్న కల్వర్ట్ ను ఆనుకొని ఉన్న రోడ్డు కోతకు గురికావడంతో ప్రయాణికులు రాకపోకలకు ఇబ్బందిగా మారగా అట్టి పరిస్థితిని మాజీ జడ్పీటీసీ ఆర్.సంతోష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ తో కలిసి వెళ్లి పరిశీలించారు.అట్టి విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ దృష్టికి తీసుకెళ్లిగా బుధవారం మొరుం మట్టి ట్రాక్టర్ సాయంతో మరమత్తులు చేయించి ప్రజల ప్రయాణం సులభతరం చేసారు.ఇట్టి రోడ్డును దగ్గర ఉండి పని చేయించిన వారు మాజీ సర్పంచ్ కొరకొప్పుల మధుకర్ గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ ఆత్రం గణపతి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముల్కల్ల సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



## బీజేపీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం

**వేమనపల్లి, సెప్టెంబర్ 17,ప్రభాతవార్త**

బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం వేమనపల్లి మండల కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు.జాతీయ జెండాను బీజేపీ మండల అధ్యక్షులు ఏట మధుకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎనుముల వెంకటేష్,మండల ఉపాధ్యక్షులు ముల్కల్ల సత్యనారాయణ,నౌనూరి రమేష్ గౌడ్,బిజెవైఎం అధ్యక్షులు కంపెల అజయ్ కుమార్,జిల్లా కౌన్సిల్ సభ్యులు మడే శ్రీకాంత్, బిజెపి మండల నాయకులు కొప్పుల మధునయ్య, సీపెల్లి కిషోర్, కోయిల స్వామి, ఒడిల మొగిలి, కుర్మ లస్మయ్య, మడే సమ్మయ్య, కుబిడే అంజి, చారి, రమేష్, కొటారి సతీష్‌లు పాల్గొన్నారు.



# వాస్తు శిల్పి, ప్రతిమ శాస్త్ర పితామహుడు విరాట్ విశ్వకర్మ

**- ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు**



**నస్పూర్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

వాస్తు శిల్పి, ప్రతిమ శాస్త్ర పితామహుడు విరాట్ విశ్వకర్మ అని ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, ప్రజా సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భగవాన్ విశ్వకర్మ జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి ఎ.భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావులతో కలిసి హాజరై విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ, విశ్వకర్మలు దేశానికి చెందిన సుందర నగరాలను, శిల్పకళా సౌందర్యాలను అద్భుతంగా తీర్చిదిద్దిన వారని అన్నారు. సమాజంలో మనుషులు సుఖంగా జీవించడానికి అవసరమైన అన్ని రకాల పనిముట్లను, వస్తువులను తయారు చేసే విశ్వకర్మలకు సమాజంలో మంచి గుర్తింపు ఉందని తెలిపారు. మన సంస్కృతిలో విగ్రహాల రూపకల్పనపై భావితరాలకు దిశా నిర్దేశం అందించిన మహనీయుడు విరాట్ విశ్వకర్మ అని, విశ్వకర్మ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పురుషోత్తం, విశ్వకర్మ వారసులు విజయ్ కుమార్, రమేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పరామర్శ

**బోథ్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

మండలంలోని పొచ్చార గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి తండ్రి ఇటీవలే మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వీరితో మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు బండారి శ్రీధర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సంధ్యారాణి, నాయకులు కార్యకర్తలు తదితరులు వున్నారు .



## ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**దిలావర్పూర్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో గల ప్రభుత్వ కార్యాలయాలలో బుధవారం నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవంలో భాగంగా త్రివర్ణ పతాకం ఎగురవేశారు. ఈ సందర్భముగా జాతీయ జెండాను ఎగురవేసి జాతీయగీతంను ఆలపించారు. అనంతరం ఉద్యోగులు నేతలు ప్రతిజ్ఞ చేశారు. ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రమేష్, ఎంపీడీవో అరుణరాణి, పిఎసిఎస్ ఛైర్మన్ రమణరెడ్డి, నాయకులు మండల పరిషత్, రెవెన్యూ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**బోథ్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

మండలంలోని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విశ్వ బ్రాహ్మణులు ఘనంగా జరుపుకునే జయంతి వేడుకలు ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని, అలాగే వెనకబడ్డ విశ్వకర్మలకు ప్రభుత్వ సహాయ సహకారాలు అందించి ఆర్థికంగా ఎదిగేలా తోడుపాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, ఉపాధ్యక్షులు రూపేష్, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



జయంతి వేడుకలలో పాల్గొన్న విశ్వబ్రాహ్మణులు

## ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

**- శ్రీరాంపూర్ జీఎం మునిగంటి శ్రీనివాస్**



**నస్పూర్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అన్నారు. బుధవారం జీఎం కార్యాలయ ఆవరణలో నిర్వహించిన స్వచ్ఛతాహి సేవ, స్పెషల్ క్యాంపెయిన్ 5.0 కార్యక్రమానికి శ్రీరాంపూర్ జీఎం ఎం. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై, ఉద్యోగులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ, స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు కొనసాగుతుందని, శ్రీరాంపూర్ ఏరియాలో ఉన్న కార్యాలయాలు, విభాగాలలో స్వచ్ఛతాహి సేవ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత కోసం కొంత సమయం కేటాయించాలని, వారానికి 2 గంటలు చొప్పున సంవత్సరంలో 100 గంటలు శ్రమదానం చేసి పరిశుభ్ర తెలంగాణ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం ఎన్. సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కె. వెంకటేశ్వర రెడ్డి, డీజీఎంలు ఎస్. అనిల్ కుమార్, రాజన్న, ఆనంద్ కుమార్, హరి నారాయణ, సెక్యూరిటీ అధికారి జక్కా రెడ్డి, పర్చేజ్ అధికారి చంద్రశేఖర్, ఎన్విరాన్మెంట్ అధికారి హనుమాన్ గౌడ్, జీఎం కార్యాలయ పిట్ కార్యదర్శి సందీప్, జీఎం కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటోలు

**బోథ్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 2024 25 సంవత్సరంలో పదవ తరగతిలో అత్యుత్తమ ప్రదర్శించిన కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బుధవారం టీచర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మెమెంటో అందివ్వడం జరిగిందనీ. దానితోపాటు ప్రథమ బహుమతిగా 1500 రూపాయలు, ద్వితీయ బహుమతి 1000 రూపాయలు, మొత్తం స్థానికంగా ఉన్న ఎనిమిది మంది విద్యార్థులకు సుమారు 10,000 లు బహుకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారి, టిడబ్ల్యూఎస్ అధ్యక్షులు ఆర్ టి వి ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ సాగర్, సలహాదారులు సదానంద్, సభ్యులు పాల్గొన్నారు.

